# విఘ్నేశ్వర నమస్కార స్తోత్రమ్

జయ విఘ్నేశ్వర! నమో నమో, జగద్రక్షకా! నమో నమో |
జయకర! శుభకర! సర్వపరాత్పర! జగదుద్ధారా! నమో నమో ||

మూషిక వాహన! నమోనమో, మునిజనవందిత! నమో నమో |
మాయా రాక్షస మదాపహరణా! మన్మథారిసుత! నమో నమో ||

విద్యాదాయక! నమో నమో, విఘ్నవిదారక, నమో నమో |
విశ్వసృష్టి లయ కారణ శంభో! విమల చరిత్రా! నమో నమో! ||

గౌరీప్రియ సుత నమో నమో గంగానందన నమో నమో |
అధర్వాద్భుతగానవినోదా! గణపతిదేవా! నమోనమో! ||

నిత్యానంద! నమో నమో, నిజఫలదాయక! నమో నమో |
నిర్మలపురవర! నిత్యమహోత్సవ! రామనాథ సుత నమో నమో ||

sakalapoojalu